DCEDRC Meeting with District Collector 17-12-2020

DCEDRC Meeting is convened today under the Chairpersonship of the Hon'ble District Collector & Magistrate Smt. M. Haritha, IAS garu at 3.30 PM in the Collector's chamber.

The following undersigned members of the DCEDRC Committee have attended the meeting.

At the outset, the chairperson has greeted the members and invited the following items of Agenda for discussion.

AGENDA

1. District Profile
2. Summary of Achievements
3. Challenges
4. Action Taken Report
5. Student Enrollment & Results
6. Academic Performance
7. Skill Development Initiatives
8. Infrastructure Development
9. Minimum Requirements
10. (CSR) Corporate Social Responsibility
11. Best Practices
12. Alumni & Parents Teachers Association.

The Convenor of the DCEDRC & Identified College GDC Narsampet Principal Lt. Dr. B. Chandramouli presented the items of Agenda and Action Taken Report of the Previous DCEDRC Meeting held on 16-09-2020 to the Chairperson and the members.

The convenor thanked the Chair Person & District Collector for sanctioning infrastructure to GDC Narsampet & GDC Wardhannapet which helped improvement in Enrolment and results.

GDC Wardhannapet Principal Dr. Samatha has represented the issue of rented building of the college. She told that the budget has not been received for rented building. The hostels are also being run in Warangal.

GDC Parkal needs accommodation as the strength is increased this year 2020-21.

The Principal (I/c) Dr. Indira Devi represented for accommodation and furniture (of dual desks 100).

GDC Narsampet Principal i/c Dr. B. Chandramouli has represented the issue of partial completion of dilapidated compound wall and Botanical garden.

Skill oriented Programs will be taken up soon after the lock down Period.

The Chair Person suggested Janashakti or other Agencies for Skill oriented Programs to students after reopening of colleges.

(Dr B. Chandramouli)
Convenor DCEDRC

17/6/20
Chair Person DCEDRC

1) Principal GDC Wardhannapet
2) Principal GDC Parkal
3. DRC Coordinator
4) Member DCEDRC
Member DCEDRC

Member DCEDRC


Exotic Plants
Ferns N Petals

ఆంధ్రజ్యోతి

## సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిత

వరంగల్ రూరల్ కల్చరల్, డిసెంబరు 17: విద్యార్థులకు భవిష్యత్‌లో సాంకేతిక పరిజ్ఞానం మరింత ఉపయోగపడే విధంగా వినియోగించాలని కలెక్టర్ హరిత సూచించారు. హన్మకొండలోని రూరల్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లా డిగ్రీ కళాశాలల విద్యాభివృద్ధి, రివ్యూ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ హరిత మాట్లాడుతూ కరోనా పరిస్థితుల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఆన్‌లైన్ తరగతులు నిర్వహించడంపై ప్రశంసించారు. ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా నూతన కోర్సులను రూపొందించాలని సూచించారు. సమావేశంలో నర్సంపేట, వర్ధన్నపేట, పరకాల డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ వి.చంద్రమౌళి, డాక్టర్ ఎం.సమత, డాక్టర్ ఎల్.ఇందిరాదేవి, డాక్టర్ ఎ.శ్రీనాథ్, బి.విష్ణుకుమార్, ఐ.శివనాగశ్రీను, కె.సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

## విజ

8 రాష్ట్ర గురుకు

దుగ్గొండి, డిసెంబరు
ఆర్థికంగా అభివృద్ధి జరు
అడిషనల్ డీజీపీ ఆర్‌ఎ
ర్తిలో నిరుపేద మహిళ
ఉచితంగా భీంహోం(గృ
శ్రమదానం చేశారు. ఈ
తూ ప్రతీ ఒక్కరు పిల్ల
సమస్యల పరిష్కారం
సంస్థ ద్వారా నిరుపేదల
కార్యక్రమంలో ఎంపీపీ
దక్షిష్ట, ఎంపీటీసీ సుమ

# సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత వినియోగించాలి : కలెక్టర్

కలెక్టరేట్: విద్యార్థుల భవిష్యత్ కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత వినియోగించాలని కలెక్టర్ హరిత అన్నారు. గురువారం సాయంత్రం కలెక్టర్ తన చాంబర్ నుంచి జిల్లాలోని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లతో పలు విద్యాభివృద్ధి అంశాలపై సమీక్షించారు. ప్రస్తుత కరోనా పరిస్థితుల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు నిర్వహించిన ఆన్‌లైన్ తరగతులను ఆమె ప్రశంసించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ప్రస్తుత జనరేషన్‌కు ఉపాధి అవకాశాలు కల్పించేలా కోర్సులను రూపొందించాలని సూచించారు. మార్కెట్‌కు అనుగుణంగా ఉన్న కోర్సులతోనే కళాశాలల మనుగడ ఉంటుందని గుర్తుచేశారు. నర్సంపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వీ చంద్రమౌళి మాట్లాడుతూ నర్సంపేట, పరకాల, వర్ధన్నపేట డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశాలు గణనీయంగా పెరిగాయన్నారు. డిగ్రీ కళాశాలలో ఉన్న అవసరాలను ప్రిన్సిపాళ్లు కలెక్టర్‌కు వివరించారు. సమీక్షలో వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట ప్రిన్సిపాళ్లు డాక్టర్ ఎం సమత, డాక్టర్ ఎల్ ఇందిరాదేవి, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ బీ విష్ణుకుమార్, ఐ శివనాగ శ్రీను, కే సునీత పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ తరగతులపై కలెక్టర్ ప్రశంసలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిత

**రూరల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే :** కరోనా నేపథ్యంలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ తరగతులపై కలెక్టర్ ఎం.హరిత ప్రశంసలు కురిపించారు. గురువారం డిగ్రీ కళాశాలల విద్యాభివృద్ధి, రివ్యూ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. భవిష్యత్తులో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం మరింత ఉపయోగపడేలా వినియోగించాలని చెప్పారు. ఉపాధి అవకాశాలు కల్పించేలా బోధన అందించాలన్నారు. ప్రిన్సిపల్స్, కమిటీ బాధ్యులు మాట్లాడుతూ.. 2020-21 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు పెరిగాయన్నారు. కళాశాలల అవసరాలను కలెక్టర్‌కు నివేదించారు. వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, కమిటీ నేతలు ఎం.సమత, ఎల్.ఇందిరాదేవి, ఏ.శ్రీనాథ్, బి.విష్ణుకుమార్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిత

**కాశోజీ సెంటర్ :** విద్యార్థులకు భవిష్యత్‌లో సాంకేతిక పరిజ్ఞానం మరింత ఉపయోగపడేలా చూడాలని కలెక్టర్ ఎం.హరిత అన్నారు. గురువారం తన చాంబర్‌లో డిగ్రీ కళాశాలల విద్యాభివృద్ధిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. కరోనా నేపథ్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు నిర్వహించిన ఆన్‌లైన్ తరగతులపై ప్రశంసించిన ఆమె.. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించేలా నూతన కోర్సులను రూపొందించాలని సూచించారు. సమావేశంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ సమతా, డాక్టర్ ఇందిరాదేవి, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ విష్ణుకుమార్, శివనాగశ్రీ, కె.సునీత పాల్గొన్నారు.